TGTEL/26/A6780
# స్పందన
తెలుగు దినపత్రిక
సంపుటి :01 | సంచిక :21 | పేజీలు 8 వెల : 5
సోమవారం 05 అక్టోబర్ 2026

విలేకరులు కావలెను
జర్నలిస్టులే యాజమాన్యంగా నడపబడుతూ
ప్రజా గొంతుకై అనతికాలంలోనే ప్రభంజనం సృష్టిస్తున్న
స్పందన దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధ్యాత ఇవ్వబడును.ఆసక్తి ఉన్న వారు
ఈ క్రింది నెంబర్లలలో సంప్రదించండి
9440657806,9440697806



# తెలంగాణలో బీసీ సీఎం కావడం ఖాయం

**భారత్ జోడో యాత్రలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని గొంతెత్తారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపించినా కేంద్ర ప్రభుత్వం దీనిని పట్టించుకోలేదు. తెలంగాణలో భాజపాకు చెందిన 8మంది ఎంపీలు, 8మంది ఎమ్మెల్యేలు ఉన్నా బీసీలకు జరుగుతున్న అన్యాయంపై పీఎం మోదీ, హోంమంత్రి అమిత్‌షాలను అడిగే ధైర్యం లేదు.**

శంషాబాద్:రాహుల్‌గాంధీ సారథ్యంలో తెలంగాణలో బీసీ సీఎం కావడం ఖాయమని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సర్కిల్ పరిధి గొల్లపల్లి సమీపంలో ఆదివారం ఓబీసీ సెల్ ఛైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓబీసీ సింహగర్జన సదస్సులో ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్ని వర్గాలకు సమన్యాయంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ 2039 వరకు తెలంగాణలో అధికారంలో ఉంటుందని వెల్లడించారు. '2023లో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని గొంతెత్తారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపించినా కేంద్ర ప్రభుత్వం దీనిని పట్టించుకోలేదు. తెలంగాణలో భాజపాకు చెందిన 8మంది ఎంపీలు, 8మంది ఎమ్మెల్యేలు ఉన్నా బీసీలకు జరుగుతున్న అన్యాయంపై పీఎం మోదీ, హోంమంత్రి అమిత్‌షాలను అడిగే ధైర్యం లేదు. జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు జాతీయ జనగణనలో కాలమ్ లేకపోవడంలో ఆంతర్యం ఏమిటి' అని ఆయన ప్రశ్నించారు. జాతీయ జనగణనలో బీసీ కులగణన చేయాలి: మంత్రి పొన్నంజాతీయ జనగణనలో బీసీ కులగణన చేస్తేనే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ..'దేశంలోనే కులగణన చేసిన ఘనత తెలంగాణ, బిహార్ రాష్ట్రాలకు దక్కింది. కులగణన ఆవశ్యకతపై క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలి. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేశాం.
సమాజంలో అన్ని
కులాల జనాభా, సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులపై స్పష్టమైన గణాంకాలు ఉండాలి' అని అన్నారు. సదస్సులో జాతీయ ఓబీసీ సెల్ నాయకుడు లేఖ్‌రామ్ సాహు, బీసీ సంక్షేమ, అభివృద్ధి శాఖల సలహాదారు వీహెచ్, ఎంపీ మల్లు రవి, సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నవీన్‌యాదవ్, దానం నాగేందర్, రాజ్ ఠాకూర్, మాజీ ఎంపీలు అంజన్‌కుమార్ యాదవ్, మధుయాష్కీగౌడ్, కార్పొరేషన్ ఛైర్మన్లు చల్లా నరసింహారెడ్డి, బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, డీసీసీ అధ్యక్షురాలు పారిజాతరెడ్డి పాల్గొన్నారు.



# తెలంగాణలో కరవు పరిస్థితి చూస్తుంటే బాధగా ఉంది: కవిత

హైదరాబాద్: రాష్ట్రంలో కరవు పరిస్థితి చూస్తుంటే బాధగా ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత (ఖుజఖ్ష్ఖు) అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వరుణయాగం చేసి.. చేతులెత్తేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికీ కరవు మండలాలను ప్రకటించలేదన్నారు. కరవు మండలాలను ప్రకటిస్తే.. రైతులకు కేంద్రం సాయం చేస్తుందని చెప్పారు. మీడియా సమావేశంలో కవిత ఈమేరకు మాట్లాడారు.'కృష్ణ జలాలు కుప్పం వరకు తరలిపోయాయి. మన పాలమూరుకు రాని పరిస్థితి. సీఎం రేవంత్‌రెడ్డి.. చంద్రబాబుకు నీళ్లను గిఫ్ట్‌గా ఇస్తున్నారు. హైదరాబాద్ సహా చాలా పట్టణాల్లో నీటి కొరత ఉంది. సాగుకు ఆరేడు గంటలకు మించి విద్యుత్ ఎక్కడా రావడం లేదు. కరెంటు కోతలు నిరూపించేందుకు కొండారెడ్డిపల్లికీ వస్తాను. ప్రభుత్వం రైతులకు కరెంటు ఇచ్చి తీరాల్సిందే" అని కవిత పేర్కొన్నారు.

# 2006 నాటి అవినీతి కేసులో జ్ఞానేశ్ కుమార్‌పై విజిలెన్స్ దర్యాప్తు



తిరువనంతపురం: సీఈసీ జ్ఞానేశ్ కుమార్ 2006లో కేరళం పీడబ్ల్యూడీ కార్యదర్శిగా ఉన్నప్పుడు చేపట్టిన కేఎస్‌టీపీ రహదారి పనుల్లో అవినీతిపై విజిలెన్స్ దర్యాప్తునకు రాష్ట్ర హోం మంత్రి రమేశ్ చెన్నితాల ఆదేశించారు. ఈ వ్యవహారంలోనే మలేసియాకు చెందిన ఓ ఇంజినీరు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రపంచ బ్యాంకు నిధులతో రూ.215 కోట్ల అంచనా వ్యయంతో అంగమలి నుంచి తిరువనంతపురం వరకూ రహదారిని పునర్నిర్మించారు. మలేసియాకు చెందిన పీఏటీఐ-బీఈఎల్, భగీరథ ఇంజినీరింగ్ సంస్థలు సంయుక్త ప్రాజెక్టుగా దీనిని చేపట్టాయి. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనులపై మలేసియాకు చెందిన ఇంజినీరు లీ సీ బీన్ పలు ఆరోపణలు చేశారు. అనంతరం మలేసియాలో ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆయన రాసిన రెండు ఆత్మహత్య లేఖల్లో జ్ఞానేశ్ కుమార్ పేరును ప్రస్తావించారు. ప్రాజెక్టు పనుల్లో తీవ్ర ఆలస్యం, భూ సమీకరణ సమస్యలు, బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, అవినీతి వంటి అంశాలపై ఆరోపణలు వచ్చాయి. జ్ఞానేశ్‌పై దర్యాప్తును కోరుతూ కేపీసీసీ నాయకుడు ఎం.వేణుగోపాల్ ఫిర్యాదు దాఖలు చేసిన నేపథ్యంలో చెన్నితాల ఈ విచారణకు ఆదేశించారు. కేరళం క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి జ్ఞానేశ్ కేంద్ర మంత్రిత్వశాఖలకు వెళ్లక ముందు ఆ రాష్ట్రంలోని వివిధ విభాగాలకు నేతృత్వం వహించారు. సర్ అంశంలో జ్ఞానేశ్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీలు ఆందోళనలు చేపట్టిన క్రమంలో తాజా పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం.



# పోడు సమస్యలను పరిష్కరిస్తాం

లక్ష్మీదేవిపల్లి: వివాదాస్పదంగా మారుతున్న పోడు భూముల సమస్యలపై త్వరలో శాశ్వత పరిష్కారం చూపుతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లలో ఆదివారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. అని పిలుపునిచ్చారు.

**"అటవీ భూములకు సంబంధించి కొన్ని అంశాలు కేంద్రప్రభుత్వ పరిధిలో ఉన్నందున కేంద్రాన్ని సంప్రదించి సమస్యల్ని పరిష్కరిస్తాం. పేదల కోసం భారాస చేయని పనుల్ని మేం చేస్తుంటే ఓర్వలేక భారాస, భాజపా నేతలు విమర్శలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లను అవసరమైతే నాలుగో విడతలో కూడా మంజూరు చేస్తాం. రాజకీయాలకతీతంగా పేదలకు కేటాయిస్తాం. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి. కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలి"**

# పాల సహకార సంఘాల బలోపేతానికి కేంద్రం కృషి



తూప్రాన్: దేశంలో పాల సహకార సంఘాల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మెదక్ జిల్లా తూప్రాన్ పురపాలిక పరిధి బ్రాహ్మణపల్లి శివారులో అమూల్ సంస్థ రూ.400 కోట్లతో నిర్మించతలపెట్టిన మిల్క్ బల్క్ యూనిట్ నిర్మాణానికి రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఎంపీ రఘునందన్‌రావులతో కలిసి కిషన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎప్పుడూ లేనట్లుగా ప్రధాని మోదీ కో-ఆపరేటివ్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారన్నారు. దేశంలో 75 వేల పాల సహకార సంఘాలు, రాష్ట్రంలో కొత్తగా 1,025 సంఘాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. డెయిరీ యూనిట్ ఏర్పాటుతో రాష్ట్రంలోని అన్ని వర్గాల రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. శ్వేత విప్లవంలో తెలంగాణ కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఎల్‌నినో నేపథ్యంలో రైతులు పాడి పరిశ్రమ ద్వారా ప్రత్యామ్నాయ ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సర్'పై కాంగ్రెస్ ఆరోపణల్లో నిజం లేదు



హైదరాబాద్: సర్(ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'సర్ ప్రక్రియను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగమే నిర్వహిస్తోంది. అభ్యంతరాలుంటే ఎన్నికల సంఘం క్షేత్రస్థాయి విచారణ జరిపిన తర్వాత మాత్రమే ఓట్ల తొలగింపుపై నిర్ణయం తీసుకుంటుంది. ఫారం-7 సమర్పించినంత మాత్రాన ఓట్లు నేరుగా తొలగించరు. దొంగ ఓట్లు, నకిలీ ఓట్ల ఏరివేత కోసమే నిబంధనల ప్రకారం ఫారం-7 విధానం ఉంది. పైగా భాజపాకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు(బీఎల్ఏ-1, బీఎల్ఏ-2) ఎవరూ కూడా అటువంటి దరఖాస్తులు సమర్పించలేదు. విచారణ దశలోనే ఉన్న అంశంపై ఇప్పుడే ఓట్లు తొలగించేస్తున్నారంటూ కాంగ్రెస్ రాద్ధాంతం చేయడం అభ్యంతరకరం.

# ఆ యుద్ధం వల్లే.. షూటింగ్‌లో భారత్‌కు పతకాలు తగ్గాయా?



జపాన్ వేదికగా ఆసియా క్రీడలు 2026 ఎడిషన్ జరిగింది. ఇందులో ఆతిథ్య దేశానికి తప్ప మిగతా అన్నింటికీ పతకాలు తగ్గాయి. అగ్ర స్థానంలోని చైనాకూ తప్పలేదు. ఇక భారత్‌కు గతంతో పోలిస్తే ఏకంగా 22 పతకాలు తగ్గాయి. అందులో షూటింగ్‌లో అనుకున్నంత మేరకు మెడల్స్ రాలేదు. ఓ యుద్ధం కారణంగానే భారత్‌కు పతకాలు తగ్గాయనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

గత ఆసియా క్రీడలు (Asian Games) చైనాలో జరిగాయి. అప్పుడు భారత్‌కు షూటింగ్‌లో 22 పతకాలు వచ్చాయి. ఇందులో 7 స్వర్ణాలు, 9 రజతాలు, 6 కాంస్యాలు ఉన్నాయి. కానీ, ఈసారి ఆ సంఖ్య 15కి పడిపోయింది. మూడు స్వర్ణాలు, 8 రజతాలు, 4 కాంస్యాలకే పరిమితమైంది. కానీ, భారత షూటర్లను మందుగుండు సామగ్రి ఇబ్బంది పెట్టడంతో అనుకున్నంత మేర ప్రదర్శన ఇవ్వలేక ఇబ్బంది పడ్డారు. మను బాకర్, రైజాన్ ధిల్లాన్, అనంత్ జీత్ సింగ్, ఈషా సింగ్ వంటివారిపై భారీ అంచనాలే పెట్టుకున్నా.. పతకాలు మాత్రం దక్కలేదు.

**ఉక్రెయిన్ - రష్యా వార్ వల్ల..**

మంచి గన్, నాణ్యమైన బుల్లెట్లు వాడినప్పుడు ప్రొఫెషనల్ షూటర్‌కు (indian Shooters) ఏ షాట్ ఎలా వెళ్తుందో కచ్చితంగా తెలుస్తుంది. మందుగుండు సామగ్రి సరిగా లేకపోతే ఎంత ఏకాగ్రతతో షూట్ చేసినా ఫలితం అనుకూలంగా రాదు. ఈసారి ఆసియా క్రీడల్లో భారత్ మహిళా షూటర్ అషి చౌక్సీకి ఇలాంటి అనుభవమే ఎదురైంది. 50 మీ . రైఫిల్ 3 పొజిషన్స్ కోసం వినియోగించిన బుల్లెట్లు (మందుగుండు సామగ్రి) సరిగా లేవని అనిపించినా..దాంతోనే పోరాడాల్సి వచ్చింది. స్టాక్ అందుబాటులో లేదని కోచ్ చెప్పడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పోటీ పడింది. చివరికి 23వ స్థానంతో ఫైనల్‌కూ అర్హత సాధించలేదు. ఇలాంటి పెద్ద వేదికల్లో ఒక్క మి.మీ తేడా వచ్చినా పతకంపై ప్రభావం చూపిస్తుంది. ఉక్రెయిన్ రష్యా (RussiaUkraine war) యుద్ధం వల్ల బుల్లెట్ల కొరత ఏర్పడిందనేది పలువురి వాదన. ఇప్పుడు ఆసియా క్రీడల్లో వాడిన సామగ్రి కూడా 2024 పారిస్ ఒలింపిక్స్ లో మిగిలిపోయింది కావడం గమనార్హం. మ్యాచ్ గ్రేడ్ .22 మందుగుండు సామగ్రిని భారత షూటర్లు ప్రాక్టీస్ కోసం వినియోగిస్తారు. కానీ, అంతర్జాతీయ కారణాలతో సరఫరాలో జాప్యం జరిగింది. దీంతో మన షూటర్లు రెగ్యులర్ సాధనకు తీవ్ర ఆటంకాలు ఎదురయ్యాయి.

**అదే తేడా..**

సాధారణంగా పౌర, రక్షణ కోసం వినియోగించే మందుగుండు (ammunition) సామగ్రి ఐదేళ్లపాటు నిల్వ ఉంటుంది. కానీ, పోటీల కోసం వాడే బుల్లెట్ సామగ్రికి మాత్రం అలాంటి పరిస్థితి ఉండదు. తేమ, ఉష్ణోగ్రత వంటి కారణాల వల్ల బుల్లెట్ పనితీరులో మార్పు వస్తుంది. భారత మాజీ షూటర్లు సుమా షిరూర్, విజయ్ కుమార్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. మందుగుండు సామగ్రిని భద్రపరిచే విధానం కూడా కీలకమైందని పేర్కొన్నారు.

# వైభవంగా ముగింపు వేడుకలు.. పతాకధారిగా నీరూ ధండా

రెండు వారాల పాటు క్రీడా ప్రియులను అలరించిన ఆసియా గేమ్స్ ఆదివారంతో ముగిశాయి. ఈ నేపథ్యంలో జపాన్‌లో నగోయా సిటీ మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో అంగరంగ వైభవంగా ముగింపు వేడుకలు జరిగాయి. అనంతరం "ఒకే ఆసియా" అనే సందేశాన్ని ముందుకు తీసుకు వెళ్తూ, ఐచినగోయా 2026 నుంచి ఖతార్‌లో జరగబోయే తదుపరి క్రీడల కోసం ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (OCA) పతాకాన్ని అధికారికంగా దోహా 2030కి అప్పగించారు. ఈసారి క్రీడల్లో 85 పతకాలు సాధించిన భారత్ ఖాతాలో 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలున్నాయి. 2023 ఆసియా గేమ్స్‌లో 106 పతకాలు సాధించి సెంచరీ మార్క్‌ను దాటిన భారత్ జపాన్‌లో మాత్రం ఆ ఫీట్‌కు 15 పతకాల దూరంలోనే ఆగిపోయింది. అయితే పతకాల పట్టికలో మాత్రం తమ నాలుగో స్థానాన్ని నిలబెట్టుకుంది. ఇక భారత్ తరఫున పతాకధారిగా నీరూ ధండా వ్యవహరించింది. ఆసియా గేమ్స్‌లో అద్భుత ప్రదర్శనతో మూడు పతకాలు సాధించిన నీరు ధండాకు భారత ఒలింపిక్ అసోసియేషన్ అరుదైన గౌరవాన్ని అందించింది.

తన పోటీలు ముగిసిన తర్వాత భారతదేశానికి చేరుకున్న నీరూ ధండా ముగింపు వేడుకల్లో పతకాధారిగా భారత బృందాన్ని ముందుండి నడిపించేందుకు శనివారమే తిరిగి జపాన్‌కు చేరుకుంది. ఈ నేపథ్యంలో ముగింపు వేడుకల్లో నీరూ ధండా భారత త్రివర్ణ పతకాన్ని చేతబూని భారత బృందాన్ని నడిపించారు. ఇక ఆసియా క్రీడల చరిత్రలో వ్యక్తిగత ట్రాప్ షూటింగ్‌లో స్వర్ణం సాధించిన తొలి భారత మహిళా షూటర్‌గా నీరూ ధండా సరికొత్త రికార్డు సృష్టించింది. ఈసారి పోటీల్లో నీరూ రెండు స్వర్ణాలు, ఒక రజతం సాధించింది. మహిళల వ్యక్తిగత ట్రాప్ ఈవెంట్‌లో స్వర్ణం గెలిచిన నీరూ ధండా ట్రాప్ మిక్స్‌డ్ టీమ్ (క్రినన్ చెనాయ్‌తో కలిసి) స్వర్ణం గెలిచింది. ఇక మహిళల టీమ్ ట్రాప్ (మనీషా కీర్, ఆషిమా అహ్లావత్‌లతో కలిసి) రజత పతకం సాధించింది. అయితే ఆసియా గేమ్స్ ప్రారంభానికి కొద్దిరోజుల ముందు ఆమె తీవ్రమైన వైరల్ జ్వరంతో బాధపడి, ఆసుపత్రిలో చేరింది. అయితే జ్వరం నుంచి కోలుకున్నప్పటికీ, నీరసంతో బాధపడుతూనే జపాన్‌కు వచ్చిన నీరూ ధండా మూడు పతకాలతో సత్తా చాటి దేశానికి గర్వకారణంగా నిలిచింది.



# 15 ఏళ్ల కుర్రాడిని హేళన చేస్తావా?.. పాక్ ఆల్‌రౌండర్‌పై కమ్రాన్ అక్మల్ ఫైర్

ఆసియా క్రీడలు 2026 క్రికెట్ టోర్నీ ఫైనల్లో టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని పాక్ ఆల్‌రౌండర్ సైమ్ అయూబ్ హేళన చేసిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో సూర్యవంశీని అవుట్ చేసిన తర్వాత సైమ్ అయూబ్ 'బేబీసిట్టింగ్' తరహా సెలబ్రేషన్ చేసుకోవడం తీవ్ర వివాదాస్పదమైంది.

దీంతో అయూబ్‌పై సర్వాత్ర విమర్శల వర్షం కురుస్తోంది. భారత అభిమానులతో పాటు పలువురు పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు సైతం అయూబ్ ప్రవర్తనను తీవ్రంగా తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో పాకిస్థాన్ మాజీ వికెట్ కీపర్‌బ్యాటర్ కమ్రాన్ అక్మల్, సైమ్ అయూబ్ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేవలం సోషల్ మీడియా పబ్లిసిటీ కోసమే అయూబ్ ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు

"ప్రస్తుతం మన జట్టు ప్రదర్శన అంత గొప్పగా ఏమీ లేదు. కానీ సోషల్ మీడియాలో హైలైట్ అవ్వడం కోసం గత కొంతకాలంగా ఇలాంటి చర్యలు జరుగుతూనే ఉన్నాయి. ఇది అంతర్జాతీయ క్రికెట్ అనే విషయాన్ని టీమ్ మేనేజ్‌మెంట్ గుర్తించాలి.

వైభవ్ సూర్యవంశీకి 13, 14 లేదా 15 ఏళ్లు కావచ్చు.. కానీ అతడు తన ప్రతిభతో సీనియర్ స్థాయిలో అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్నాడు. సైమ్ అయూబ్ ఇంకా చిన్న పిల్లాడు కాదు, ముందు తన సొంత ప్రదర్శనపై దృష్టి పెడితే మంచిది" అని అక్మల్ గేమ్ ప్లాన్' యూట్యూబ్ షోలో పేర్కొన్నాడు.

కాగా ఫైనల్ మ్యాచ్‌లో అయూబ్ దారుణంగా విఫలమయ్యాడు. వైభవ్ సూర్యవంశీ వికెట్ తీసినప్పటికీ అయూబ్ తన నాలుగు ఓవర్లలో 47 పరుగులు సమర్పించుకున్నాడు. ఫీల్డింగ్‌లో రెండు క్యాచ్‌లను జారవిడిచాడు. అదేవిధంగా బ్యాటింగ్‌లో 22 బంతులు ఎదుర్కొని 29 పరుగులు ఔటయ్యాడు.



# ధోని మాటలు స్ఫూర్తి నింపాయి: షై హోప్

భారత్‌తో మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో విండీస్ కోల్పోయింది. అయితే, చివరి-మ్యాచ్‌లో విండీస్ ఆ సారథి షై హోప్ అజేయ సెంచరీతో గెలిపించాడు. హోప్ 143 బంతుల్లో 17 ఫోర్లు, 3 సిక్స్‌ల సాయంతో 162 పరుగులు చేశాడు. అతడికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా తనకు టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని మాటలు స్ఫూర్తిగా నిలిచాయని గుర్తు చేసుకున్నాడు.

''ఎంఎస్ ధోని అద్భుతమైన వ్యక్తి. అతడితో నేను గతంలో మాట్లాడా. ఆ సందర్భంగా చెప్పిన మాటలు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. ఏదైనా లక్ష్య సాధనలో మనం అనుకున్న దానికంటే ఎప్పుడూ ఎక్కువ సమయం ఉంటుందని అన్నారు. ఈ మ్యాచ్‌లో కేవలం తుది ఫలితంపైనే ఎక్కువగా దృష్టి పెట్టకుండా చివరి వరకూ మ్యాచ్‌ను తీసుకెళ్లేందుకు ప్రయత్నించా. లక్ష్యం గురించి మరీ ఎక్కువగా ఆందోళన పడకుండా.. బౌండరీలను సాధించడం ఎలా అనేది ఫోకస్ చేశా'' అని హోప్ తెలిపాడు.

దానిపై అవగాహన ఉంది

''భారత జట్టు అప్పటికే కొన్ని ఓవర్లు వెనకబడి ఉందని నాకు తెలుసు. ఆఖర్లో ఎక్కువ మంది ఫీల్డర్లు బయట ఉండరని తెలుసు. సర్కిల్‌లో ఐదుగురు ఉండాలి. ఇలాంటి స్కోరును డిఫెండ్ చేయడం కష్టమని తెలుసు. వాటన్నింటిని పరిగణనలోకి తీసుకొని బ్యాటింగ్ చేశా. అదృష్టవశాత్తూ మాకు మంచే జరిగింది.'' అని వెల్లడించాడు.

# శ్రమపడేలా చేశారు.. వెస్టిండీస్‌పై గంభీర్ ప్రశంసలు



వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌ను 21తో కైవసం చేసుకున్న తర్వాత టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు. భారత జట్టును చివరి వరకు శ్రమించేలా చేసిన వెస్టిండీస్ ఆటతీరును ప్రశంసించాడు. సిరీస్ గెలవడానికి తమ ఆటగాళ్లు చేసిన కష్టాన్ని కూడా కొనియాడాడు.

తొలి వన్డేలో విరాట్ అద్భుత శతకంతో భారత్ సునాయాస విజయం సాధించింది. అయితే ఆ తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో వెస్టిండీస్ గట్టి పోటీ ఇచ్చింది. రెండో వన్డేలో 400కు పైగా పరుగులు చేసిన విండీస్.. చివరి మ్యాచ్‌లో ఏకంగా 352 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి సంచలన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో విండీస్ కెప్టెన్ షాయ్ హోప్ అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. సిరీస్ విజయంపై గంభీర్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. "నమ్మకం, కష్టంతో సాధించిన సిరీస్ విజయం ఇది. మా ఆటగాళ్ల పట్ల గర్వంగా ఉంది. ఈ సిరీస్‌ను మాకు సులభంగా దక్కకుండా చేసిన వెస్టిండీస్‌కు గౌరవం" అంటూ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. రెండో వన్డేలో 405 పరుగులుతొలి వన్డేలో భారత బౌలర్లపై ఆధిపత్యం చెలాయించలేకపోయిన వెస్టిండీస్.. రెండో మ్యాచ్‌లో మాత్రం చెలరేగిపోయింది. భారత బౌలింగ్‌ను చితక్కొట్టిన విండీస్ బ్యాటర్లు ఏకంగా 405 పరుగులు చేశారు. భారత్ ఆ మ్యాచ్‌లో విజయం సాధించినప్పటికీ.. వెస్టిండీస్ బ్యాటింగ్ ప్రదర్శన టీమిండియాకు హెచ్చరికగా నిలిచింది. ఆ తర్వాతి మ్యాచ్‌లో విండీస్ మరోసారి భారత బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంది. హోప్ అద్భుత ఛేజింగ్మ్యాడో వన్డేలో భారత్ కేఎల్ రాహుల్ శతకంతో 351/7 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీంతో భారత్ సిరీస్‌ను 30తో క్లీన్‌స్వీప్ చేస్తుందని అంతా భావించారు.అయితే షాయ్ హోప్ అద్భుత బ్యాటింగ్‌తో భారత అంచనాలను తారుమారు చేశాడు. భారత బౌలర్లపై ఒత్తిడి పెంచుతూ విండీస్‌ను లక్ష్యం దిశగా నడిపించాడు. చివరికి 352 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన వెస్టిండీస్.. సిరీస్‌ను 12తో ముగించింది.

# కెప్టెన్‌గా రుతురాజ్.. మ్యాచ్ టైమింగ్స్

ఆస్ట్రేలియాఎ జట్టు భారత్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇరుజట్ల మధ్య రెండు మ్యాచ్‌ల అనధికారిక టెస్టు సిరీస్ ముగిసిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 6, 9, 11 మధ్య మూడు మ్యాచ్‌ల అనధికారిక వన్డే సిరీస్ జరగనుంది. ఈ నేపథ్యంలో మ్యాచ్‌లకు సంబంధించి టైమింగ్స్, లైవ్ స్ట్రీమింగ్ వివరాలను బీసీసీఐ వెల్లడించింది.

తొలి వన్డే డే నైట్‌లో జరగనుండగా, మిగిలిన రెండు మ్యాచ్‌లు డే ఫార్మాట్‌లో జరగనున్నాయి. అక్టోబర్ 6న జరగనున్న తొలి వన్డే మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభం కానుండగా, మిగతా రెండు వన్డేలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నాయి. మ్యాచ్‌లన్నీ పాండిచ్చేరి వేదికగా జరగనుండగా, హాట్ స్టార్‌లో లైవ్ స్ట్రీమింగ్ కానుంది.

మ్యాచ్‌ల టైమింగ్స్ వివరాలు..□అక్టోబర్ 6న తొలి అనధికారిక వన్డే మధ్యాహ్నం 2 గంటల నుంచి□అక్టోబర్ 9న రెండో అనధికారిక వన్డే ఉదయం 9 గంటల నుంచి□అక్టోబర్ 11న మూడో అనధికారిక వన్డే ఉదయం 9 గంటల నుంచి(మ్యాచ్‌లన్నీ పాండిచ్చేరి వేదికగా..



జియో హాట్ స్టార్‌లో లైవ్ స్ట్రీమింగ్)

కెప్టెన్‌గా రుతురాజ్‌కాగా ఇండియాఎ జట్టును రుతురాజ్ గైక్వాడ్ నడిపించనున్నాడు. పడిక్కల్, సాయి సుదర్శన్, ప్రియాన్ష్ ఆర్య, రజత్ పటీదార్, ప్రభ్‌సిమ్రన్ సింగ్ వంటి స్టార్ ఆటగాళ్లు జట్టులో ఉండడంతో సిరీస్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌లో ఆడడం అనుమానమే.

ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ)లో కోలుకుంటున్న పాండ్యా తాజాగా మళ్లీ గాయపడినట్లు తెలుస్తోంది. ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో అతడి కుడి మోకాలు కింద భాగంలో గాయమైందట. స్కానింగ్ రిపోర్టుల ఆధారంగా అతడికి కనీసం మూడు వారాల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. ఈ క్రమంలో ఆస్ట్రేలియాఎతో జరగనున్న వన్డే సిరీస్ నుంచి హార్దిక్‌ను తప్పించి అతడి స్థానంలో ముంబై ఆల్‌రౌండర్ సూర్యాన్ష్ షెడ్గెకు చోటు దక్కింది. ఆసీస్‌తో సిరీస్‌కు భారతఎ జట్టురుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), ప్రియాన్ష్ ఆర్య, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, రజత్ పాటీదార్, కుమార్ కుషాగ్రా, నిశాంత్ సింధు, విప్రజ్ నిగమ్, అర్షిన్ కులకర్ణి, అర్షద్ ఖాన్, నమన్ ధీర్, సూర్యాన్ష్, ప్రభ్‌సిమ్రన్ సింగ్, గ్రూర్ సింగ్, గుర్జప్‌నీత్ సింగ్, యశ్ ఠాకూర్



# టీమిండియాకు భారీ షాక్!

ఆస్ట్రేలియాఎతో మూడు వన్డేల అనధికారిక మూడు వన్డేల సిరీస్‌కు ముందు భారత్‌ఎ జట్టుకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా గాయం కారణంగా దూరమయ్యాడు. ఐపీఎల్2026 నుంచి పోటీ క్రికెట్ దూరంగా ఉన్న హార్దిక్.. ఆసీస్‌ఎ సిరీస్‌తో మైదానంలో అడుగు పెడతాడని అంతా భావించారు. కానీ బెంగుళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కోలుకుంటున్న హార్దిక్ పాండ్యా తాజాగా మరో కొత్త గాయం బారిన పడ్డాడు. ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో అతడి కుడి కాలి మోకాలు కింద భాగంలో గాయమైంది.

స్కానింగ్ రిపోర్టుల ఆధారంగా అతను కనీసం మూడు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ క్రమంలో అక్టోబర్ 6వ తేదీ నుంచి ఆస్ట్రేలియాఏ జట్టుతో జరిగే వన్డే సిరీస్ నుంచి అతడిని సెలక్టర్లు తప్పించారు. దీంతో పాండ్యా స్థానంలో ముంబై ఆల్‌రౌండర్ సూర్యాన్ష్ షెడ్గేకు చోటు దక్కింది. 23 ఏళ్ల ఈ యువ ఆల్‌రౌండర్ ఇప్పటికే సీనియర్ జట్టు తరఫున అరంగేట్రం కూడా చేశాడు. ఇప్పుడు మరోసారి వైట్ బాల్ క్రికెట్‌లో తన సత్తా చాటేందుకు అతడికి అవకాశం లభించింది. షెడ్గే కూడా గాయం నుంచి కోలుకుని వస్తున్నాడు. హార్దిక్ విషయానికి వస్తే.. ఇప్పటికే విండీస్‌తో టీ20లకు కూడా దూరమైన ఈ బరోడా ఆల్‌రౌండర్ న్యూజిలాండ్ పర్యటనకు కూడా వెళ్లేది అనుమానమే..

# శుబ్‌మన్ గిల్ అరుదైన రికార్డు..

వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌ను 21 తేడాతో టీమిండియా ముగించింది. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన మూడో వన్డేలో గెలిచి సిరీస్ క్లీన్ స్వీప్ చేయాలని భావించిన భారత్‌కు విండీస్ షాకిచ్చింది. 352 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి క్లీన్ స్వీప్ నుంచి కరేబియన్ జట్టు తప్పించుకుంది. చివరి మ్యాచ్‌లో టీమిండియా ఓడిపోయినప్పటికీ, 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు మాత్రం కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌కే దక్కింది.

గిల్ మూడో వన్డేలో విఫలమైనప్పటికి తొలి రెండు మ్యాచ్‌లలో వరుసగా సెంచరీ, డబుల్ సెంచరీలతో చెలరేగాడు. ఈ సిరీస్‌లోని 3 ఇన్నింగ్స్‌లలో కలిపి మొత్తం 334 పరుగులు సాధించాడు. దీంతో గిల్ ఒక అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. భారత్ తరఫున వన్డేల్లో అత్యధిక సార్లు (7 సార్లు) 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు గెలుచుకున్న మూడో ఆటగాడిగా దిగ్గజాలు యువరాజ్ సింగ్, ఎంఎస్ ధోనీ, సౌరవ్ గంగూలీ సరసన నిలిచాడు.

యువీ, ధోనీ, గంగూలీలు కూడా ఏడేసి సార్లు ఈ అవార్డును గెలుచుకోగా, గిల్ కేవలం 70 వన్డేల్లోనే ఈ ఘనత సాధించడం విశేషం. త్వరలో న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌లో గిల్ రాణిస్తే, వీరి రికార్డును అధిగమించి రెండో స్థానంలోకి వెళ్లే అవకాశముంది.



స్పందన తెలుగు దినపత్రిక

# ముగిసిన 40 రోజుల ఉపవాస ప్రార్థనలు....





జహీరాబాద్ అక్టోబర్ 04 (స్పందన)

పట్టణ పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో 'హోలీ ప్రేయర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గత 40 రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న ఉపవాస ప్రార్థనలు ఆదివారం నాడు అత్యంత వైభవంగా, దివ్యమైన రీతిలో ముగిశాయి.?అల్లీపూర్‌లోని 'ప్రిన్స్ ఫంక్షన్ హాల్' వేదికగా జరిగిన ఈ ముగింపు వేడుక అపూర్వ ఘట్టంగా నిలిచింది. ఈ మహా సభకు జహీరాబాద్ ప్రాంతంతో పాటు చుట్టుపక్కల వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన విశ్వాసులతో ప్రాంగణం కిటకిటలాడింది. దాదాపు 2000 మందికి పైగా సంఘ సభ్యులు మరియు భక్తులు ఈ ప్రత్యేక ప్రార్థనల్లో ఏకమనసుతో పాల్గొని దేవుని కృపను, అభిషేకాన్ని సంపూర్ణంగా పొందుకున్నారు. ?మంత్ర ముగ్ధులను చేసిన అత్యంత శక్తివంతమైన దైవ సందేశం ?ఈ చారి త్రాత్మక వేడుకలో భాగంగా బ్రదర్ అగస్టిన్ అందించిన దైవ సందేశం సభలోని ప్రతి ఒక్కరి హృదయాలను హత్తు కుంది. ఆయన నోటి నుండి వెలువడిన ప్రతి మాట దైవిక శక్తితో జీవపు వాక్కులతో ప్రజలను కదిలించి వేసింది. 40 రోజుల ఉపవాస కాలంలో దేవుని సన్నిధిలో గడపడం వల్ల కలిగే అద్భుతమైన ఆత్మీయ బలం ప్రార్థనకున్న అసాధారణ శక్తి మరియు విశ్వాస జీవితంలో విజయం సాధించే మార్గాలను ఆయన ఎంతో ఆత్మీయతతో వివరించారు. ?బ్రదర్ అగస్టిన్ అందించిన ఆ చాలా మంచి అత్యంత శక్తి వంతమైన సందేశానికి అక్కడున్న వేలాది మంది భక్తులు అక్షరాలా మంత్రముగ్ధులై పోయారు. ఆయన వాక్యామృతాన్ని ఆలకిస్తున్నంతసేపు ప్రాంగణమంతా ఒక దివ్యమైన నిశ్శబ్దంతో పాటు పరమాత్మ సన్నిధి అనుభూతి కల్గింది. ఆత్మీయతతో

పరిమళించిన ప్రాంగణం ఆ సభలో ప్రతి ఒక్కరూ ఆ దైవిక సందేశాన్ని శ్రద్ధగా విని, దేవుని ఆత్మతో నింపబడి అద్భుతమైన ఆత్మీయతను నూతన ఉత్తేజాన్ని పొందు కున్నారు. కన్నీటి ప్రార్థనలతో స్తుతి గీతాలతో ఆ ప్రాంతమంతా దేవుని మహిమతో నిండి పోయింది. జహీరాబాద్ అల్లీపూర్‌లోని ప్రిన్స్ ఫంక్షన్ హాల్‌లో ఈ 40 రోజుల ఉపవాస దీక్షలు ఇంత ఘనంగా ముగియడం పట్ల విశ్వాసులు ఆనందభాష్పాలు రాల్చారు. ఈ మహా కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి కావడానికి అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరికీ, సహకరించిన దేవుని బిడ్డలకు నిర్వాహకులు హృదయపూర్వక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన సీఐకి మర్యాదపూర్వకంగ కలిసిన బీజేపీ నాయకులు..

జహీరాబాద్ అక్టోబర్ 04 (స్పందన)



న్యాల్కల్ మండల బీజేపీ నాయకులు ఆదివారం నాడు మర్యాదపూర్వకంగ కలిశారు. అనంతరం హద్నూర్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నర్సింలు అధికారిని బీజేపీ న్యాల్కల్ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింలుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల నాయకులు మాట్లాడుతూ, నూతన సీఐ నర్సింలు ఆధ్వర్యంలో హద్నూర్ పరిధిలో శాంతిభద్రతలు మరింత మెరుగుపడి, ప్రజలకు పోలీస్ శాఖ నుంచి మెరుగైన సేవలు అందాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందు బాటులో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్, ప్రధాన కార్యదర్శి భీమన్న యాదవ్, కార్యదర్శులు శ్రీకాంత్ ముదిరాజ్, నర్సింలు, సీనియర్ నాయకులు వీరారెడ్డి, వీరన్న పాటిల్, రాజిరెడ్డి, కాశీనాథ్ పాటిల్, ప్రశాంత్, బీజేవైఎం మండల అధ్యక్షులు విష్ణుపాటిల్, బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు రాహుల్ పాటిల్. జిల్లా కిసాన్ మోర్చా నాయకులు శరణయ్య స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు....

## ఇంటి నిర్మాణానికి భూమిపూజా చేసిన సర్పంచ్ రాజ్ కుమార్...



జహీరాబాద్ అక్టోబర్ 04 (స్పందన)

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల ఆర్థిక సహకారన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మనియర్ పల్లి గ్రామ సర్పంచ్ బ్యాగారి రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం నాడు గ్రామంలో మంజూరు అయినా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనుల్లో భాగంగా ఇంటి నిర్మాణం పనికి సర్పంచ్ భూమి పూజా చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మించారు.. నీరు వెళ్లే దారి మరిచారు..!

## రోడ్డు పక్కన మురుగు నీటి జలమయం పట్టించుకోని అధికారులు!

కోహీర్, అక్టోబరు 4 (స్పందన)



కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎన్‌హెచ్ 65 జాతీయ రహదారి పక్కన ఉన్న సర్వీస్ రోడ్డుపై కనీస డ్రైనేజీ సౌకర్యం లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్వీస్ రోడ్డుకు ఆనుకుని నాల నిర్మాణం చేపట్టక పోవడంతో వర్షపు నీరు వెళ్లే మార్గం లేక రోడ్డు పక్కనే నిలిచి పోతోంది. దీంతో వాహన దారులు, పాదచారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారి రోడ్డు బురదమయంగా మారడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి పక్కనే ఇలాంటి పరిస్థితి నెలకొనడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు మండి పడుతున్నారు. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు స్పందించి సర్వీస్ రోడ్డుకు పక్కన వెంటనే నాల నిర్మాణం చేపట్టి, వర్షపు నీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డు నిర్మించారు. కానీ నీరు వెళ్లే దారి మరిచారు అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమంగా ఎర్రరాయిని తరలిస్తున్న లారీ సీజ్.....

జహీరాబాద్ అక్టోబర్ 04 (స్పందన)న్యాల్కల్ మండలం లోని హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు గంగ్వార్ ఎక్స్ రోడ్ దగ్గర వాహన తనిఖీలు చేపడుతుండగా ఒక లారీ అనుమానాధస్పదంగా రావడంతో పోలీసు వారు అట్టి లారీని ఆపి తనిఖీ చేయగా అందులో ఎర్రరాయి నింపబడి ఉండడం వలన అట్టి లారీ డ్రైవర్ కు ఎర్ర రాయికి సంబంధించిన పత్రాలు లేనందున అతని వివరాలు అడగగా తన పేరు శివకుమార్ మన్నెల్లి గ్రామం కర్ణాటక రాష్ట్రం. అక్రమ ఎర్ర రాయిని నింపుకొని ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా వివిధ గ్రామాలకు తరలిస్తూ అధిక మొత్తం డబ్బులను వసూలు చేస్తున్నట్లు సమాచారంతో ఎలాంటి ప్రభుత్వా అనుమతి లేకుండా అక్రమంగా ఎర్రరాయిని తరలిస్తున్న లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసుకుని, ఎర్రరాయిని తరలిస్తున్న లారీని అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ తెలిపినారు.

# టాటా ఏసీ వాహనాన్ని వెనక నుండి ఢీకొన్న కారు

కొండపాక అక్టోబర్ 04 (స్పందన):



ఆదివారం రోజు మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు నెక్సన్ కారు టిఎస్ 02 ఎఫ్ హెచ్ 9136 డ్రైవర్ కారును వేగంగా నడుపుకుంటూ వెళ్లి ముందు వెళ్తున్న టాటా ఏసీ ఆటో ఏపీ 20 టీసీ 0408 దానికి వెనకాల నుండి ఢీ కొనడంతో ఇవ్వడంతో ఆటో వెళ్లి ముందు వెళ్తున్న స్కూటీ కి గుద్దుకొనగా స్కూటీ నడుపుతున్న తుప్పత్తి వినయ్ తండ్రి రాములు గ్రామం కొడకండ్ల అనే వ్యక్తికి చేయి ఫ్రాక్చర్ అయింది. కాగా చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గ్రామస్థాయిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గాప్రసాద్.

రాయపోల్ అక్టోబరు 04 (స్పందన)



రాయపోల్ మండలంలోని కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ కమిటీల నియామకాలు చేపడుతున్నట్లు మండల అధ్యక్షుడు దుర్గాప్రసాద్ తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లింగారెడ్డి పల్లి గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ఉమ్మడి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, లింగారెడ్డిపల్లి గ్రామంలో నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ నీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరేలా ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామాధ్యక్షులు, ఉపాధ్యక్షులు పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో రాయపోల్ మండల కార్యదర్శి ఉప్పరి రాజు ఉపాధ్యక్షులు ఉషనగళ్ళ స్వామి బాల రామ గౌడ్ మాజీ మండలం పార్టీ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి స్వామి గ్రామ అధ్యక్షుడిగా కుమార్ స్వామి ఉపాధ్యక్షులుగా మహేందర్ కొత్త కుమారు మల్లేశం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి రామారావు వార్డు సభ్యులు ఎలుక కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ--ఏ కోసం ముదిరాజ్‌ల సమరశంఖం



## ఎమ్మెల్సీ, కార్పొరేషన్ పదవుల్లో ప్రాతినిధ్యం కల్పించాలి

## అక్టోబర్ 7న భారీ ర్యాలీ.. ప్రభుత్వానికి వినతిపత్రం

## డిమాండ్లు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం: నారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్

జిన్నారం, అక్టోబర్ 4 (స్పందన):




బీసీ--డీ నుంచి బీసీ--ఏలోకి మార్చే వరకు ముదిరాజ్‌ల పోరాటం ఆగదని జిన్నారం మండల ముదిరాజ్ సంఘం స్పష్టం చేసింది. రానున్న రెండు నెలల్లో ఖాళీ కానున్న రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ముదిరాజ్ సమాజానికి అవకాశం కల్పించడంతో పాటు కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేసింది. తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే భవిష్యత్‌లో రాజకీయంగా తగిన సమాధానం చెప్పాల్సి వస్తుందని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ హెచ్చరించారు. జిన్నారం మండలంలోని రెండు మున్సిపాలిటీల పరిధిలో ఆదివారం మండల ముదిరాజ్ సంఘాల సమావేశం నిర్వహించారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మండల కమిటీ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ అధ్యక్షులు, గ్రామ సంఘాల నాయకులు, ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్ సమాజం జనాభా పరంగా, సామాజికంగా, రాజకీయంగా బలమైన వర్గంగా ఉన్నప్పటికీ తగిన స్థాయిలో రాజకీయ ప్రాతినిధ్యం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రెండు నెలల్లో ఖాళీ కానున్న రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ముదిరాజ్ కుటుంబానికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిరాజ్ సమాజానికి రాజకీయ పదవుల్లో సముచిత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ముదిరాజ్ సమాజానికి రానున్న రోజుల్లో కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు. తమ సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. హామీలు, డిమాండ్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే ముదిరాజ్‌లలో అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

### బీసీ--ఏ కోసం భారీ ర్యాలీ

ముదిరాజ్‌లను బీసీ--డీ నుంచి బీసీ--ఏలోకి మార్చాలన్న ప్రధాన డిమాండ్‌తో అక్టోబర్ 7న భారీ ర్యాలీ నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. జిన్నారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి ముదిరాజ్ కుటుంబాలు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని నాయకులు నిర్ణయించారు. ర్యాలీ అనంతరం ప్రభుత్వానికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించనున్నారు. బీసీ--ఏ సాధన ముదిరాజ్ సమాజం హక్కు అని, ఆ హక్కు కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అక్టోబర్ 7న జరిగే ర్యాలీని విజయవంతం చేయడం ద్వారా ముదిరాజ్‌ల ఐక్యతను చాటాలని కోరారు.

### గ్రామ కమిటీల ఏర్పాటుకు ప్రత్యేక కమిటీ

మండలంలోని గ్రామాల్లో ముదిరాజ్ సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు నూతన గ్రామ కమిటీల ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. ఇందుకోసం ఎనిమిది మందితో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామాల వారీగా సంఘాలను ఏర్పాటు చేసి, ముదిరాజ్ సమాజాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ముదిరాజ్ సమాజానికి సంబంధించిన సమస్యలు, హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని నాయకులు సూచించారు. భవిష్యత్‌లో చేపట్టే ఉద్యమాలు, కార్యక్రమాలకు గ్రామ కమిటీలే కీలకంగా వ్యవహరించాలని నిర్ణయించారు.

### ఐక్యతే బలం

ముదిరాజ్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా అందరూ ఏకతాటిపైకి రావాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు. "ఐక్యతే మన బలం.. బీసీ--ఏ మన హక్కు" అనే నినాదంతో అక్టోబర్ 7న జరిగే ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం నాయకులు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ అధ్యక్షులు, గ్రామ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అతనితో పని చేయడం, స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎంతో ప్రత్యేకం



కథ ఎంత ముఖ్యమో.. ఆ కథలో భాగమయ్యే నటీనటులు, సాంకేతిక నిపుణులు కూడా అంతే ముఖ్యమని అంటున్నారు కథానాయిక మాళవిక మోహనన్. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ దక్షిణాది సినిమాలతో పాటు హిందీ చిత్రసీమలోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారు. ఇటీవల 'సర్దార్ 2'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ.. ప్రస్తుతం విజయ్ సేతుపతితో కలిసి నటించిన 'పాకెట్ నోవెల్' కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ అనేది కేవలం కెమెరా ముందు నటించడం మాత్రమే కాదని.. ఒక బృందంతో కలిసి నెలల తరబడి ప్రయాణించడం, వారితో ఎన్నో అనుభవాలను పంచుకోవడం కూడా అందులో భాగమేనని ఆమె పేర్కొన్నారు. కొన్ని సినిమాలు చేస్తున్న సమయంలో ఆ చిత్ర బృందమే ఒక ప్రత్యేకమైన ప్రపంచంలా మారిపోతుందని మాళవిక తెలిపారు. ఈ సినిమా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ అనేది కేవలం కెమెరా ముందు నటించడం మాత్రమే కాదని.. ఒక బృందంతో కలిసి నెలల తరబడి ప్రయాణించడం, వారితో ఎన్నో అనుభవాలను పంచుకోవడం కూడా అందులో భాగమేనని ఆమె పేర్కొన్నారు. కొన్ని సినిమాలు చేస్తున్న సమయంలో ఆ చిత్ర బృందమే ఒక ప్రత్యేకమైన ప్రపంచంలా మారిపోతుందని మాళవిక తెలిపారు. పాకెట్ నోవెల్ కూడా తనకు అలాంటి అనుభూతినే ఇచ్చిందని చెప్పారు. ఈ సినిమాలో భాగం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. షూటింగ్ సమయంలో నటీనటులు, సాంకేతిక బృందం కలిసి ఎక్కువ సమయం గడుపుతారని.. రోజులో ఎన్నో గంటలు కలిసి పనిచేస్తూ ఒకరినొకరు అర్థం చేసుకుంటారని మాళవిక వివరించారు. ఈ క్రమంలోనే చిత్ర బృందంలోని వ్యక్తులు తెలియకుండానే కుటుంబ సభ్యుల్లా మారిపోతారని ఆమె అభిప్రాయపడ్డారు.పాకెట్ నోవెల్ కూడా తనకు అలాంటి అనుభూతినే ఇచ్చిందని చెప్పారు. ఈ సినిమాలో భాగం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. షూటింగ్ సమయంలో నటీనటులు, సాంకేతిక బృందం కలిసి ఎక్కువ సమయం గడుపుతారని.. రోజులో ఎన్నో గంటలు కలిసి పనిచేస్తూ ఒకరినొకరు అర్థం చేసుకుంటారని మాళవిక వివరించారు. ఈ క్రమంలోనే చిత్ర బృందంలోని వ్యక్తులు తెలియకుండానే కుటుంబ సభ్యుల్లా మారిపోతారని ఆమె అభిప్రాయపడ్డారు. 'పాకెట్ నోవెల్'లో విజయ్ సేతుపతితో కలిసి పనిచేయడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభవమని మాళవిక

# ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాస్ కన్నుమూత



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ప్రయోగాల మాంత్రికుడిగా పేరుగాంచిన ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు (94) కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోభారంతో బాధపడుతున్న ఆయన, చెన్నైలోని కావేరి ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో సినీ ప్రపంచం దిగ్భ్రాంతికి గురైంది.సినీ ప్రస్థానం.. ప్రయోగాల బాటసింగీతం శ్రీనివాసరావు 1931 సెప్టెంబర్ 21న నెల్లూరు జిల్లా ఉదయగిరిలో జన్మించారు. కేవలం దర్శకుడిగానే కాకుండా రచయితగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, నటుడిగా బహుముఖ ప్రతిభను చాటుకున్నారు. తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎన్నో అద్భుతాలను సృష్టించిన ఆయన తెలుగుతో పాటు పలు ఇతర భాషల్లో కలిపి మొత్తం 60కి పైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు.సినిమా రంగంలో విభిన్నమైన ప్రయోగాలు చేయడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారు. మాటలు (డైలాగులు) లేకుండా మూకీ తరహాలో ఆయన రూపొందించిన పుష్పక విమానం చిత్రం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అలాగే ఆదిత్య 369, భైరవద్వీపం, విచిత్ర సోదరులు, మయూరి, మైఖేల్ మదన కామరాజు, అపూర్వ సహోదరులు, సొమ్మొకడిది సోకొకడిది వంటి ఎన్నో చిరస్మరణీయ చిత్రాలను ప్రేక్షకులకు అందించారు.సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన చివరి చిత్రం సింగ్ గీతం 94 ఏళ్ల వయసులో కూడా ఆయన దర్శకత్వ బాధ్యతలు చేపట్టి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. చలనచిత్ర రంగానికి ఆయన చేసిన విశేష సేవలకు గాను రెండు జాతీయ పురస్కారాలు, 5 నంది అవార్డులతో పాటు పలు ఫిల్మ్‌ఫేర్ అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. విలక్షణ దర్శకుడిగా భారతీయ తెరపై తనదైన చెరగని ముద్ర వేసిన సింగీతం శ్రీనివాసరావు మృతి సినీ పరిశ్రమకు తీరని లోటు.సినీ ప్రముఖుల సంతాపంసింగీతం శ్రీనివాస్ మృతిపై ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.. ఆయన ఇక లేరనే వార్త తనకు చాలా బాధాకలిగించిందన్నారు. ఆదిత్య 369, పుష్పక విమానం,

# శ్రీకాంత్, ఊహల ప్రేమకథ ఎలా మొదలయ్యిందో తెలుసా..





నటుడు శ్రీకాంత్ మేక, తన వ్యక్తిగత జీవితం, సినీ ప్రస్థానంపై గతంలో ఓ ఇంటర్వ్యూలో అనేక ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ప్రేమ, పెళ్లి గురించి మాట్లాడుతూ, ప్రేమకు నిర్వచనం అండర్‌స్టాండింగ్ అని స్పష్టం చేశారు. కేవలం ఆకర్షణతో కూడిన ప్రేమ శాశ్వతం కాదని, నమ్మకం, పరస్పర అవగాహన బంధాన్ని బలపరుస్తాయని ఆయన వివరించారు. తన సతీమణి ఊహతో ప్రేమ వివాహం చేసుకోవడానికి గల కారణాలను పంచుకున్నారు. ఇద్దరూ కలిసి నాలుగు సినిమాలు చేయగా, ఊహ మెంటాలిటీ, ఆమె సాఫ్ట్ నేచర్ తనకు బాగా నచ్చాయని, తనలో కనిపించిన ఆ లక్షణాలే ఆమె పట్ల ప్రేమకు దారితీశాయని చెప్పారు. శ్రీకాంత్ తన వంటల అభిరుచి గురించి మాట్లాడారు. అప్పుడప్పుడు ఇంట్లో వంటగదిలోకి వెళుంటారా అని అడగ్గా, ఇంట్లో కాదు కానీ, తన స్వగ్రామం కర్ణాటకలోని గంగావతిలో స్నేహితులతో కలిసి వంటలు చేస్తుంటానని తెలిపారు. అక్కడ తమకు ఒక హౌస్ ఉందని, స్నేహితులతో వెళ్లినప్పుడు బయట నుంచి తెప్పించుకోవడం కాకుండా, స్వయంగా వంట కార్యక్రమాలు పెట్టుకుంటామని చెప్పారు. పప్పుచారు, చికెన్ వంటివి కూడా వండుతానని, తన భార్య ఊహకు ఫోన్ చేసి వంట పద్ధతులు కనుక్కుంటానని సరదాగా వెల్లడించారు.తన సినీ కెరీర్ గురించి మాట్లాడుతూ, తనకు బాగా నచ్చిన దర్శకులలో కె. రాఘవేంద్ర రావు, కృష్ణవంశీ ముందుంటారని చెప్పారు. ఈవీవీ సత్యనారాయణ, కృష్ణారెడ్డి, విశ్వనాథ్ అందరూ ఇష్టమే అయినా, కృష్ణవంశీతో తనకు ఎక్కువ ఫ్రెండ్‌షిప్ ఉందని, "ఒరే ఒరే" అనుకునేంత చనువు

# మరీ ఎక్కువ అందంగా ఉందని సినిమాల్లో నుంచి తీసేశారు.



కేవలం అందంగా ఉన్నందుకే ఆమె అనేక సినిమాల నుండి తిరస్కరించబడింది. చాలా మంది దర్శకులు ఆమెను ఒక 'మెయిన్‌స్ట్రీమ్' నటిగా భావించి నిరాకరించారు. ఆమె మరెవరో కాదు బాలీవుడ్ నటి దియా మిర్జా. నటి దియా తండ్రి జర్మన్ , తల్లి బెంగాలీ. ఆమె తల్లి తన జర్మన్ తండ్రికి విడాకులు ఇచ్చి తిరిగి వివాహం చేసుకున్నారు. ఈ కారణంగా, దియా తన ఇంటిపేరుగా తల్లిదండ్రులిద్దరి ఇంటిపేర్లను ఉపయోగించరు.మాధవన్, రీమా సేన్ నటించిన తమిళ సూపర్ హిట్ చిత్రం 'మిన్నలే' హిందీ రీమేక్ 2001లో విడుదలైంది. 'రెహనా హై తేరే దిల్ మే' చిత్రంలో మాధవన్ సరసన నటించడం ద్వారా నటి దియా హిందీ చిత్రసీమలో కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో మాధవన్, దియాల మధ్య కెమిస్ట్రీ అభిమానులను ఆకట్టుకుని, సినిమాను విజయవంతం చేసింది.మాధవన్, రీమా సేన్ నటించిన తమిళ సూపర్ హిట్ చిత్రం 'మిన్నలే' హిందీ రీమేక్ 2001లో విడుదలైంది. 'రెహనా హై తేరే దిల్ మే' చిత్రంలో మాధవన్ సరసన నటించడం ద్వారా నటి దియా హిందీ చిత్రసీమలో కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో మాధవన్, దియాల మధ్య కెమిస్ట్రీ అభిమానులను ఆకట్టుకుని, సినిమాను విజయవంతం చేసింది.తొలి చిత్రంలోనే దియా అందం, నటన గురించి చర్చ జరిగింది. అయినప్పటికీ, ఈ నటి అనేక తిరస్కరణలను ఎదుర్కొంది. నటి దియా మీర్జా మంచి కథలతో కూడిన అర్థవంతమైన చిత్రాలలో నటించడానికి చాలా ఆసక్తి చూపింది. కానీ, ఆమె చాలా అందంగా ఉన్నందున ఆ పాత్రకు సరిపోదని చెబుతూ చిత్ర దర్శకులు ఆమెను తిరస్కరించారు. ఈ విషయాన్ని స్వయంగా బయటపెట్టింది. తొలి చిత్రంలోనే దియా అందం, నటన గురించి చర్చ జరిగింది. అయినప్పటికీ, ఈ నటి అనేక తిరస్కరణలను ఎదుర్కొంది. నటి దియా మీర్జా మంచి కథలతో కూడిన అర్థవంతమైన చిత్రాలలో నటించడానికి చాలా ఆసక్తి చూపింది. కానీ, ఆమె చాలా అందంగా ఉన్నందున ఆ పాత్రకు సరిపోదని చెబుతూ చిత్ర దర్శకులు ఆమెను తిరస్కరించారు. ఈ విషయాన్ని స్వయంగా బయటపెట్టింది. "దర్శకులు నన్ను 'మెయిన్‌స్ట్రీమ్'

# సింగర్స్ లేరని ఆ సినిమాలో పాట పాడిన త్రివిక్రమ్..



దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో హీరో వెంకటేశ్ నటిస్తున్న లేటేస్ట్ మూవీ ఆదర్శ కుటుంబం. ఈ చిత్రాన్ని త్వరలోనే ఆడియన్స్ ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ క్రమంలోనే ఈ చిత్రం ప్రమోషన్లలో పాల్గొంటున్న త్రివిక్రమ్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన కెరీర్‌లో అరుదైన గాయకుడిగా మారిన సంఘటనలను, అలాగే తన వ్యక్తిగత అభిప్రాయాలను ఈ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆయన దర్శకత్వం వహించిన నువ్వే నువ్వే చిత్రంలోని "కంప్యూటర్స్, ఆర్ట్స్, సైన్స్" పాట ప్రారంభ కోరస్‌ను తానే పాడినట్లు వెల్లడించారు. ఈ పాట రికార్డింగ్ సమయంలో రాత్రి బాగా పొద్దుపోవడంతో, గాయకులు ఎవరూ అందుబాటులో లేరు. మరునటి రోజు చిత్ర యూనిట్ ఊటీలో షూటింగ్‌కు బయలుదేరాల్సి ఉండటంతో సమయం తక్కువగా ఉండేది. అప్పటి పరిస్థితులలో నేరుగా రికార్డింగ్ చేసుకునే సాంకేతికత కూడా అందుబాటులో లేకపోవడం వల్ల, సంగీత దర్శకుడు కోటితో కలిసి త్రివిక్రమ్ స్వయంగా ఆ పాటలోని కొన్ని లైన్లను ఆలపించారు. "పాపంరో పాపాయిరో" వంటి నాలుగు లైన్ల లిరిక్స్ మాత్రమే తాను పాడానని, "కంప్యూటర్స్, ఆర్ట్స్, సైన్స్" పాటలోని ప్రధాన భాగాన్ని మాత్రం గాయకులే పాడారని త్రివిక్రమ్ స్పష్టం చేశారు. ఈ సంఘటన ఆయన సినీ

# ఇలా నిలదొక్కుకోవడం అంటే మామూలు విషయం కాదు



అంతేకాకుండా, ఉదయభాను తన తండ్రి గొప్ప వారసత్వం గురించి అనేక విషయాలు పంచుకున్నారు. తన తండ్రి కలం పేరు కూడా ఉదయభాను అని, ఆయన కోహెడ్‌లో విగ్రహం ఉన్న గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఒక వ్యక్తికి ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా ఊర్లో విగ్రహం పెట్టడం అసాధ్యమని, ఇది తన తండ్రి గొప్పతనాన్ని తెలియజేస్తుందని ఉదయభాను అన్నారు. తన తండ్రి రాసిన కవితలన్నీ బయటకు వచ్చి ఉంటే బాగుండేదని, అయితే తాను చిన్నప్పుడే నాన్నకి దూరమవడం వల్ల వాటిని భద్రపరచలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కవితలు విప్లవాత్మకంగా ఉండేవని, అప్పటి పెత్తనం, దొరల మీద ఆయన కవితలు రాసేవారని, ఊరంతా కూర్చొని ఆయన కథలు వినేదని ఊరి ప్రజలు తనకు చెప్పేవారని గుర్తు చేసుకున్నారు.తన తండ్రి గురించి ఒక జ్ఞాపకాన్ని కూడా ఉదయభాను పంచుకున్నారు. ఒక బాపు, రాములు మామ అని పిలవమనే వ్యక్తి, ఒకరోజు తమ ఇంటికి వచ్చి, చిన్నపిల్ల అయిన ఉదయభాను కాళ్ళు పట్టుకొని ముద్దు పెట్టుకున్నాడని, ఆమె వేలును తన తండ్రి వేలితో పోల్చుకొని "నాన్న కాళ్ళు, నాన్న కాళ్ళు" అని ఏడ్చాడని తెలిపారు. ఇది తన తండ్రి పట్ల ప్రజలకు ఉన్న ఆదరాభిమానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. తన తండ్రి దాదాపు 150 ఎకరాల భూమిని గ్రామానికి దానం చేశారని, ఆయన ఒక జమీందారని ఊరి ప్రజలు చెప్పేవారని ఉదయభాను వెల్లడించారు. ఆయనకు ఉన్న భావజాలమే ఆ దానానికి కారణమని, అయితే తమ కుటుంబం ఆ ఆస్తి నుంచి ఒక్క చిల్లిగవ్వ కూడా తీసుకోలేదని ఉదయభాను స్పష్టం చేశారు.

Printed, Published, Owned by Md Nazeer Ahmed, Published from 5-8-124/231, Narayana Reddy colony, Sangareddy, Telangana 502001 Printed At Saketh Printers SY. No. 212, Trinetra Complex, Veerabadra Nagar, Sangareddy, Telangana 502001,RNI NO TGTEL26/A6780